Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, అక్టోబరు 10, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కోల్డ్ రిలీఫ్ ఎండీ అరెస్ట్



చెన్నై, అక్టోబరు 9 : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్డ్‌రిఫ్ దగ్గు సిరఫ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్‌లో మూత్రపిండాల వైఫల్యం కారణంగా 20 మంది మరణించిన కేసులో ప్రధాన చర్యలు తీసుకున్నారు. మధ్య ప్రదేశ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) విషపూరిత దగ్గు సిరప్ "కోల్డ్‌రిఫ్" తయారు చేసిన శ్రీసాన్ ఫార్మా కంపెనీ యజమాని రంగనాథన్ గోవిందన్‌ను అరెస్టు చేసింది. బుధవారం రాత్రి అతన్ని పట్టుకున్నారు. అయితే అతనిపై పోలీసులు 20,000 రూపాయల రివార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే.. నిజాని రంగనాథన్ గోవిందన్ చెన్నైలోని తన ఇంటికి, తమిళనాడులోని కాంచీపురంలోని తన ఫ్యాక్టరీకి తాళం వేసి తన భార్యతో కలిసి పరారీలో

(మిగతా 2వ పేజీలో)



## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత భవిష్యత్ కార్యాచరణ : మంత్రి పొన్నం ప్రభాకర్



## బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా నోటికాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేసారు

### 42% రిజర్వేషన్లు బీసీలకు ఇస్తాం

### ఆ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు: మంత్రి వాకిటి శ్రీహరి



## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితం

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

### రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను పణంగా పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

### హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం -వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలి

### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

హైదరాబాద్ అక్టోబర్ 9 : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం పట్ల.. కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన,.. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈరోజు ఓబీసీలు ఎదుర్కొంటున్న దురవస్థకు కారణమని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి, న్యాయపరమైన లొసుగులను సరిచేసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు. ఆగస్టు 31న అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్‌కు పంపినప్పటికీ, గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి ఉన్న మూడు నెలల గడువు ముగియకముందే ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం గవర్నర్‌కు పంపిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ గడువు పూర్తికాకముందే ప్రభుత్వం తొందరపడి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి చట్టపరమైన లొసుగులను సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ అంశాన్ని

(మిగతా 2వ పేజీలో)

# జీవో నెం. 9పై హైకోర్టు స్టే

### లోకల్ ఎన్నికలపై ప్రభావం

హైదరాబాద్, అక్టోబరు 9 : తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించింది. ఈ జీవో ఆధారంగా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగించడం అసాధ్యంగా మారింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. తరువాత రిప్లైలు దాఖలు చేసేందుకు పిటీషనర్లకు 2 వారాల సమయం ఇచ్చింది ధర్మాసనం. పంచాయతీ రాజ్ చట్టంలో 285-ఏ సెక్షన్‌ను సవరించే బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం దానిని అధికారికంగా నోటిఫై చేసి, 42% బీసీ కోటాను అమలు చేసి ఉండేది. ప్రస్తుతం బిల్లు గవర్నర్ దగ్గర ఆమోదానికి ఉంది, కానీ ఆమోదం లేకున్నా ప్రభుత్వం గో (గవర్నమెంట్ ఆర్డర్) నెం. 9 ద్వారా కోటాను ప్రకటించింది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం, గవర్నర్‌కు బిల్లు అందిన తేదీ నుంచి 1 నెల (కొన్ని సందర్భాల్లో 3 నెలలు) గడువులో ఆమోదం ఇవ్వకపోతే, అది స్వయంచాలకంగా చట్టంగా (డీమ్డ్ పాస్డ్) పరిగణించాలి. తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9 అమలుపై కోర్టు మధ్యంతర స్థాయిలో స్టే విధించింది. జీవో అమలు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లు వేసిన తర్వాత.. అభ్యంతరాల దాఖలుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. చివరగా.. బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం, గురువారం సుదీర్ఘ వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని అన్నారు. ఇంటింటికెళ్లి సర్వే చేశారని, ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో బీసీ జనాభా 57.6శాతం ఉన్నట్లు తేలిందన్న ఆయన.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు కోర్టుకు వివరించారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు.మరో న్యాయవాది రవివర్మ తెలంగాణ ప్రభుత్వం తరఫున తన వాదనలు వినిపిస్తూ%ా% రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు



42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇలాంటి పద్ధతి అమలులో ఉందని, తెలంగాణలో కూడా ఇది వర్తిస్తుందని ఏజీ వాదించారు. ఈ బిల్లు ఇంకా ఆ కాలపరిమితి లోపల ఉంది కాబట్టి, ఆమోదం లేకున్నా చట్టబద్ధమేన్నారు. సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని హైకోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. . బీసీ జనగణన శాస్త్రీయంగా నిర్వహించాం. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా

(మిగతా 2వ పేజీలో)

## బస్సెక్కిన కేటీఆర్, హరీష్ ప్రభుత్వానికి అల్టిమేటం



హైదరాబాద్, అక్టోబరు 9 : తెలంగాణలో ఆర్టీసీ ఛార్జీల పెంపును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుపట్టింది. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పేరుతో కుటుంబంపై పెను భారం మోపుతున్నారని, ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోందని నేతలు ఆరోపించారు. ఛార్జీల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు బస్ భవన్ ముట్టడికి యత్నించారు. అయితే కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయినప్పటికీ కేటీఆర్, హరీష్, సహా కొద్ది మంది నేతలు ఆర్టీసీ బస్‌లలో ప్రయాణించి బస్‌భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎండీని కలిసి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ మార్గం నుంచి , మాజీ మంత్రి హరీష్‌రావు మెహదీపట్నం నుంచి , పద్మారావుగౌడ్ ఇంకో పక్క నుంచి బస్‌లు ఎక్కి బస్ భవన్‌కు చేరుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి టికెట్ తీసుకున్న నేతలు ప్రభుత్వం తీసుకున్న ఛార్జీల పెంపు నిర్ణయంతో ఒక్కో కుటుంబంపై నెలకు వెయ్యి రూపాయల వరకు భారం పడుతుందని అన్నారు. మహిళలకు ఉచితం అంటూనే మిగతా వారి నుంచి భారీగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఇది సరికాదని ఆర్టీసీ నష్టాల్లో ఉంటే కచ్చితంగా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు. దీనికి ప్రజలపై భారం వేయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు

(మిగతా 2వ పేజీలో)



## దాదాపుగా దీపక్ రెడ్డి పేరు ఖరారు?

హైదరాబాద్, అక్టోబరు 9 : తెలంగాణలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై అన్ని పార్టీలు గట్టిగా ఫోకస్ పెట్టాయి. అందుకు తగ్గట్టుగానే పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ముందే అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఈ ఎన్నికల వ్యూహం కోసం ప్రత్యేకంగా వార్ రూంనుర్పాటు చేసింది. దీని కేంద్రంగానే ప్రచారాన్ని మరింత పరుగులు పెట్టించనున్నారు.కాంగ్రెస్ కూడా బుధవారం రాత్రి తన అభ్యర్థిని ఫైనల్ చేసింది. గతంలో పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌ను బరిలోకి దింపుతున్నట్టు వెల్లడించింది. లోకల్‌గా పట్టున్న ఆయనైతే సీటు గెలవడం సులభం అవుతుందని ఎంత మంది పోటీలో ఉన్నా నవీన్ యాదవ్‌వైపు ముఖ్యమంత్రి, మిగతా

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో డిజిటల్ హైవేలు



**హైదరాబాద్, అక్టోబరు 9, (వాయిస్ టుడే )**

తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది. తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ ATMS అందుబాటులోకి వస్తుంది. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం AI టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి. NH-44 పరిధిలోని నాగ్‌పూర్-హైదరాబాద్-బెంగళూరు మార్గంతో పాటు

(మిగతా 2వ పేజీలో)

# గెరిల్లా పోరాట యోధుడు ఎర్నెస్టో చేగువేరా

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా చేగువేరా వర్ధంతి




నాచారం (వాయిస్ టుడే):గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి,మూర్తీభవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు ఎర్నెస్టో చేగువేరాలి అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ అన్నారు. చేగువేరా వర్ధంతిని ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయం ఈసీఐఎల్ లో చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం- ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందని వారు అన్నారు.చేగువేరా అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడని వారు అన్నారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని-మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలి అన్న చేగువేరా మాటలు నేటి ప్రపంచానికి పోరాట పటిమను చూపుతుందని వారు ఉద్ఘాటించారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని... మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి, వారిని విప్లవోద్యమం వైపు మళ్ళించకుండా విప్లవాన్ని విజయవంతం చేయడం అసాధ్యమని చే అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. రైతాంగం, కార్మిక వర్గం అనే రెండు పట్టాలమీద విప్లవమనే రైలు ప్రయాణం చేయాల్సి ఉంటుందని, తడిమట్టి ముద్ద, మార్క్సిజం మౌళిక భావనలు రెండూ ఒక్కటే అన్నారు. కుమ్మరి కళాకారుని చేతుల్లో ఆ చక్రం మీద మనిషి అవసరం కోసం వివిధ ఆకృతుల్ని రూపొందించినట్లుగా ఆయా సమాజాల భౌతిక పరిస్థితుల్ని బట్టి మార్క్సిజాన్ని అన్వయించుకోవచ్చన్నారు.ఎన్ని రాజకీయ అభిప్రాయాలున్నా, సైద్ధాంతిక విభేదాలున్నా అంతిమంగా ప్రజల విముక్తే విప్లవకారుడి ధ్యేయం కావాలన్నారు. చేగువేరా తాను జీవితాంతం ఏ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాడో అదే అతన్ని ఫ్యాషన్ ఐకాన్ గా మార్చేసి,ఆయన పేరు మీద నేటికీ వందల కోట్ల వ్యాపారం చేయడం విషాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రాజ్ కుమార్, అనిత ఉప్పల్ నియోజకవర్గం ఆఫీస్ బేరర్స్ సాయికుమార్, హసీనా, ప్రేమ్, స్వప్న, దివ్య పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం

### హైకోర్టు తీర్పుతో నిరాశ చెందాం

### :- ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని, హైకోర్టు తీర్పుతో నిరాశ చెందామని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం పై ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఇందులో భాగంగా బీసీ రిజర్వేషన్ల కోసం మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందని,కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా మా సీఎం ఒంటరి పోరాటం చేశారన్నారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని,కులగణన చేయడంతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీ ల లెక్క తేల్చామని,బీసీ నోటికాడి బువ్వ అందకుండా పోయిందని, అందుకు కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలే కారణమని ఆయన అన్నారు.అయినా మేం నిరాశ చెందం..మా పోరాటం కొనసాగుతుందని,మా ప్రభుత్వం న్యాయపోరాటాన్ని కొనసాగిస్తుందని, తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడతామన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని,బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికైనా బీసీ ల ఆవేదనను అర్థం చేసుకోవాలని,బీసీ లు ఎవరూ అధైర్యపడొద్దని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పని సరిగా రిజర్వేషన్లు సాధించుకుందామన్నారు.



## సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. గురువారం భువనగిరి మండలం కేంద్రంలో ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఏ టీ సి సెంటర్ లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ కోర్సుల్లో విద్యార్థులు శిక్షణ ఇస్తున్నారని.విద్యార్థులకు అన్నివసతులుఅందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. విద్యార్థులు అందరూ కూడా కష్టపడి శ్రద్ధ తో ట్రైనింగ్ పూర్తి చేసుకోవాలని సూచించారు . రాబోయే కాలంలో మొత్తం ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ రంగంలో జాబ్ లు ఉంటాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా పొందవచ్చును అన్నారు. ఏటీసీలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్ బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ కఠినంగా శిక్షించాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ( వాయిస్ టుడే ప్రతినిధి ):- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గావాయీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్,ప్రజా సంఘాల నాయకుడు భట్టు రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి షరీఫ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడి హేయమైన చర్య అని, ఈ ఘటన భారతదేశ రాజ్యాంగంపై జరిగిన దాడి అని దీనిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని వారు ఈ సందర్బంగా అన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు అని దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న న్యాయ వ్యవస్థ కు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జస్టిస్ గవాయిపై దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఇది భారత రాజ్యాంగానికి ఒక మచ్చలాగా ఉండిపోతుందని వారు ఈ సందర్భంగా అన్నారు. భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రకారం అన్ని మతాలకు కులాలకు సమాన హక్కులు ఉన్నాయి కానీ కొందరు మత ఉన్మాదులుగా వ్యవహరించి భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మానవత్వాన్ని కాలరాస్తు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని వారన్నారు. ఇలాంటి దుర్మార్గాపు చర్యల పట్ల ప్రభుత్వాలు కఠినంగా ఉండి రాజ్యాంగ వ్యతిరేక దాడులకు పాల్పడిన వ్యక్తులకు కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారుడు ఇబ్రహీం బియబాని, అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా, కోశాధికారి బైరపాక సీరిల్, సహాయ కార్యదర్శి ఎస్ కే హుస్సేన్,సభ్యులు ఫసిఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రఫీ ఉద్దీన్ గౌరీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజద్,సిపిఎం పార్టీ నాయకులు మాయ కృష్ణ, మైనార్టీ నాయకులు అమీన్ మైమన్, హనీఫ్ మైమన్ ఎస్ కే మహది హాసన్,హాజీ, షకీల్, కబీర్, తదితరులు పాల్గొన్నారు.

## 'రామ గోశాలలను స్థాపించాలి'

### వైదిక్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు నరేందర్ కుమార్ చతుర్వేది

బషీర్ బాగ్ : అక్టోబర్09 (వాయిస్ టుడే) రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 'రామ గోశాలలను' స్థాపించాలని వైదిక్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు నరేందర్ కుమార్ చతుర్వేది సూచించారు.గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రశాంత్ దాస్ స్వామీజీతో కలిసి నరేందర్ కుమార్ చతుర్వేది మాట్లాడుతూ తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు అనుగుణంగా 17 గో పార్లమెంట్ సభ్యులు (గో ఎంపీలు) నియమించబడ్డారని, ప్రతి గో ఎంపీ తన పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల కోసం గో ఎమ్మెల్యేలను నియమిస్తారని, ప్రతి గో ఎమ్మెల్యే తమ పరిధిలో ఒక 'రామ గోశాలను' స్థాపించాలని సూచించారు.ఈ విధంగా గ్రామ పంచాయతీ స్థాయిల్లో నియామకాలు కొనసాగేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.తద్వారా 'గోమాత రాష్ట్ర మాత' సందేశం ప్రతి పౌరుడికి చేరుతుందన్నారు. గోవును జాతీయ ప్రాణిగా వెంటనే ప్రకటించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.మహంత్ శ్రీ యోగి దాస్ జీ హైదరాబాద్, చెంగల సూర్యప్రకాష్ రాజ్ మల్కాజ్ గిరి, ఎ.లక్ష్మణ్ రెడ్డి వరంగల్, జ్యోతి వైష్ణవిదేవి సికింద్రాబాద్ గో ఎంపీలుగా నియమించబడ్డారని వారు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

### :-సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

### సిజెఐ బి.ఆర్ గవాయి దాడి ఘటన న్యాయ వ్యవస్థను దెబ్బతీసే కుట్ర

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన నిత్యం ప్రజల కోస%శీ% పోరాటాలు ఉద్యమాలు నిర్వహించే ప్రజల గొంతుకగా నిలుస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఉప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కలిసి పనిచేయడానికి సిపిఐ సిద్ధంగా ఉ%శీ%దని,సిపిఐ కి బలం ఉన్నచోట్ల జడ్పీటీసీ లుగా, ఎంపీటీసీలుగా,సర్పంచులుగా,వార్డు మెంబర్లుగా పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్తో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ను కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ,చెడ చంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, ఏశాల అశోక్, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## హక్కుల సాధన కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలి

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

హైదరాబాద్, అక్టోబర్ 09: హక్కుల సాధన కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, బీజేపీ మత్స్యకారుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ లోకబోయిన రమణ ముదిరాజ్, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కెపి మురళీకృష్ణ లతో కలిసి దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై హైకోర్టు మధ్యంతర స్టే విధించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే విధించడం బీసీ సమాజానికి చారిత్రకంగా తగిలిన పెద్ద దెబ్బ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక కుల గణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో తీసుకువచ్చిందన్నారు. అగ్రకులాలకు చెందిన కొందరి రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా జీవో 9ను అడ్డుకునే కుట్ర జరిగిందన్నారు. ఈ విషయంలో అవసరమైతే సుప్రీంకోర్టు వరకు పోరాటం కొనసాగిస్తామని, అంబేద్కర్ ఇచ్చిన ఓటుతోనే ఇలాంటి కుట్రలకు సమాధానం ఇస్తామని అన్నారు. న్యాయ పోరాటంతో పాటు ప్రజా పోరాటం కూడా ప్రారంభిస్తామి ఆయన పేర్కొన్నారు. బీసీల ఐక్యతతోనే బీసీల రిజర్వేషన్లను సాధించుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



## కొంపల్లి మున్సిపాలిటీలో ఊర చెరువు సుందరీకరణ, దూల్లపల్లి బిటి రోడ్డు కోసం

### మంజూరై రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్లును కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణ అలాగే దూల్లపల్లి ఎన్ టి ఆర్ విగ్రహం నుండి ఇండస్ట్రియల్ ఏరియా వరకు సరైన రోడ్డు మార్గం లేక గుంతలు ఉండటం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ మాజీ ఎమ్మెల్యే తెలుసు కొని బిటి రోడ్డు మంజూరు కొరకై తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్ కలిసి దూలపల్లి ప్రజలు,వాహనదారులు పడే ఇబ్బంది తెలియజేయడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి తక్షణ మంజూరుకు సహకరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేసారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ పాల్గొన్నారు.



## ఓటు చోరి సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(వాయిస్ టుడే): మేడ్చల్ డీసీసీ కార్యాలయంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి లి అధ్యక్షతన నిర్వహించిన లిఓటు చోరి సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో పాల్గొన్నా స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, పీసీసీ కార్యదర్శులు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జులు బండి రమేష్, పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక పవిత్ర హక్కు అని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును హరించే యత్నాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపారు. ఓటు చోరీని అరికట్టడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, డీసీసీ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, నసుయ్ ఐఎన్టియుసి ప్రతినిధులు, మైనారిటీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10 లీటర్ల నాటుసారా సీజ్..

### దందాకు పాల్పడుతున్న భార్య, భర్తల అరెస్ట్..

### సారాతో పాటు ఒక స్కూటర్ స్వాధీనం..

శేరిలింగంపల్లి, అక్టోబర్ 9(వాయిస్ టుడే): తక్కువ ధరకు నాటుసారా కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతూ దందాకు పాల్పడుతున్న భార్య, భర్తను శంషాబాద్ టాస్ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటు సారా, బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధూల్ పేట్ కు చెందిన రాధికా బాయి, శంకర్ ల వద్ద నుంచి రేఖా బాయి, కిషన్ సింగ్ ల నాటు సారాను నానక్ రామ్ గూడ లో కూలీలకు అమ్ముతూ దందా చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శంషాబాద్ జిల్లా టాస్క్ పోర్ టీమ్ గురువారం నానక్ రామ్ గూడలో దాడులు నిర్వహించగా రేఖా బాయి, కిషన్ సింగ్ ల వద్ద 10 లీటర్ల నాటు సారా బయటపడింది. దీంతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు నిందితులను అప్పగించారు.

వాయిస్ టుడే

హైదరాబాద్

శుక్రవారం, 10 అక్టోబరు 2025



## స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

### - ఎన్నికల అధికారి హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- స్థానిక సంస్థల ఎన్నికలకు నేటినుండి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లాలో మొదటి విడతగా మండలాల్లో,10జెడ్పిటిసి, ఎంపిటీసీ 84 స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయని జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి హనుమంత రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి , యాదగిరిగుట్ట,రాజాపేట ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హనుమంత రావు అధికారులను ఆదేశించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకి సంబందించి ఈరోజు జరగనున్న నోటిఫికేషన్ విడుదల,నామినేషన్ ప్రక్రియ కై చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సెంటర్ లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ వేసే అభ్యర్థులు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ సెంటర్లో లో అడిగి తెలుసుకోవచ్చు అన్నారు.

ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ సమయం లో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా కలెక్టర్ వివరించారు. మొదటి విడతలో అడ్డ గూడూరు, మోత్కూర్, ఆలేరు,ఆత్మ కూర్ యం, బొమ్మలరామారం, గుండాల, మోటకొండూర్, రాజాపేట తుర్కపల్లి యాదగిరిగుట్ట మండలాలలో ఎన్నికల నిర్వహించేందుకు గురువారంరోజు నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. నామినేషన్ ప్రక్రియ జరిగే ఈ మూడు రోజులు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## దుండిగల్ గ్రామంలో బి ఆర్ ఆర్ రిసార్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(వాయిస్ టుడే) (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) దుండిగల్ గ్రామంలో బి ఆర్ ఆర్ రిసార్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు , లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న దరువు అంజన్న

**సామాజిక సేవా రంగాలలో పాల్గొనడం గర్వనీయం**

**దరువు అంజన్న చేసిన సమాజ సేవకు తగిన గుర్తింపు**

**సమాజంలో స్వార్థం ఎక్కువైంది**

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(వాయిస్ టుడే) మానవసేవే మాధవ సేవ అన్నారు పెద్దలు కానీ నేడు సమాజంలో స్వార్థం ఎక్కువైందని మనిషిని మనిషిగా గుర్తించే రోజు లేదని అయితే దరువు అంజన్న లాంటివారు తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసి సమ సమాజ సేవ చేయడం హర్షించదగ్గ విషయమని ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవా రత్న అవార్డు గ్రహీత వడ్లకొండ వెంకట్రావు అన్నారు. ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వారు సమాజ సేవ చేసిన వారికి ఇచ్చే అవార్డును 2025 గాను దరువు అంజన్నను ఎంపిక చేశారు, హైదరాబాదులో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో దరువు అంజన్నకు ఈ అవార్డు అందజేశారు ఈ సందర్భంగా ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రసన్న ఆరోహి మాట్లాడుతూ నేటి సమాజంలో అన్నదమ్ములు అక్క చెల్లెలు సైతం ఆర్థిక సంబంధాల కూపిలో మునిగిపోయి మానవ సంబంధాలు మర్చిపోతున్నారని అందుకే మేము మా సంస్థ తరఫున సమాజ చేసిన వారికి, ఈ అవార్డు అందజేస్తామని ఈ సంవత్సరం దరువు అంజన్నను ఎంపిక చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ మానవ జన్మ ఎత్తినందుకు సమాజ సేవ చేయాలని అప్పుడే జన్మకు సార్థకత చేకూరుతుందని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు కళాకారులు పాల్గొని సంగీత కచేరి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదు.. ప్రజా కంఠక పాలన ప్రజలను ధోకా చేసే పాలన

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ..

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(వాయిస్ టుడే): పెంచిన ఆర్టిసీ బస్సు చార్జీలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం నుంచి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బయల్దేరి వెళ్తుండగా పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వ తీరుపై, నిరసనలను అణచివేసేందుకు ప్రభుత్వ చర్యలపై మీడియా ముఖంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంద రోజుల్లో అరు గ్యారెంటీలను అమలుచేస్తామంటూ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 700 రోజులైనా ఎటువంటి హామీలను నెరవేర్చలేకపోయింది.

**ఇది ప్రజా పాలన కాదు ప్రజా కంటక పాలన ప్రజలను ధోకా చేసే పాలన.**

పోలీసుల నిర్బంధాలతో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అడ్డుకోవచ్చు గానీ ప్రజల్లోని ఆవేశాన్ని, కోపాన్ని ఆపలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయానం అంటూనే, మరో పక్క బస్సు చార్జీలను పెంచడం చూస్తుంటే ఒక చేత్తో ఇస్తూనే



మరో లాక్కుంటూ ఉంది. అసలు మిమ్మల్ని ఫ్రీ బస్ పెట్టమన్నది ఎవరు బస్సు చార్జీలను పెంచమన్నది ఎవరు బస్సు ఛార్జీల పెంపుపై సీఎం సమాధానం చెప్పాలి.

రాష్ట్రంలో అసమర్థ, అరాచక పాలన కొనసాగుతా ఉంది. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తా ఉన్నది. రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. నేడు రైతులు కేసీఆర్ సమయంలో ఆటోలో యూరియా బస్తాలే ఇంటికి వచ్చేవని కేసీఆర్ పాలన ను గుర్తు చేసుకుంటున్నా ఉన్నారు. వడ్లను కొనలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. రైతాంగం తో మహిళలు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో పాటు అన్నీ వర్గాల ప్రజలను పచ్చి బట్టతో గొంతు కోసేలా ప్రభుత్వ పాలన ఉంది. దేశంలోనే ఘోరంగా విఫలమైన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది కేవలం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే గట్టి బుద్ధి చెబుతారు.



## చలో బస్‌భవన్ నిరసన - పోలీసుల ముందస్తు హౌస్ అరెస్ట్

కూకట్‌పల్లి, అక్టోబర్ 9(వాయిస్ టుడే): తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఐక్య ప్రయత్నంలో భాగంగా బుధవారం నిర్వహించ తలపెట్టిన "చలో బస్‌భవన్" కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిర్వహించబోయిన చలో బస్‌భవన్ కార్యక్రమాన్ని పోలీసులు నిరోధించడం ప్రజాస్వామ్యానికి భారీ అడ్డుకట్టని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనపుడు రాజ్యాంగబద్ధమైన మార్పుల కోసం శాంతి యుతంగా తమ హక్కులను వినిపించే హక్కు కలిగి ఉన్నారని, దానిపై నిషేధాలు వేయడం అన్యాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనకు ఇదొక ఉదాహరణగా మారిందని, ప్రజలు ఇప్పటికే ఈ ప్రవర్తనను తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు. ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## సింపతి మీద ఓట్లు రావు

**నమ్మకాన్ని వమ్ము చేయకుండా జూబ్లీహిల్స్‌లో విజయ దంకా మోగిస్తాం.**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, 9 అక్టోబర్ (వాయిస్ టుడే): బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రజలకు ఏం చేసిందో చెప్పి ఓట్లు అడగాలని సింపతితో ఓట్లు పడే అవకాశం ఏం లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జూబ్లీహిల్స్ లో విజయ డంకా మోగిస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని తన తండ్రికి సత్సంబంధాలు ఉన్నాయని తమ కుటుంబ సేవా గుణం ప్రతి ఒక్కరికి తెలుసునని ప్రజల దీవెనలు పార్టీ అధిష్టానం ఆశీస్సులతో గెలిచి తీరుతామని అన్నారు.

# ఓలా... మరమ్మత్తులో మరీ డీలా...

### వినియోగదారుల గోల....

### భవిష్ అగర్వాల్ ఇది ఏలా....?

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓలా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు కొన్న వినియోగదారుల కథలు, వెతలు అంతా ఇంతా కాదు, ఎందుకు కొన్నామా దేవుడా అని తలలు పట్టుకుని నరకాన్ని అనుభవిస్తున్నామంటున్నారు.చిన్న చిన్న మరమ్మత్తులకు సైతం రోజుల తరబడి జాప్యం చేస్తున్నారని, కొన్ని మరమ్మతులకు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని, కంపెనీ వ్యవహరించే తీరుతో విసిగిపోతున్నామంటున్నారు. అవకాశం ఉంటే వాహనాలు తిరిగి తీసేసుకొని మా డబ్బుల్లో కొంతైనా తిరిగి ఇవ్వండి అంటూ కొందరు, వాహనాన్ని మీరే తీసుకుని ఫైనాన్స్ క్లోజ్ చేస్తే చాలు అని మరికొందరు వినియోగదారులు తమ బాధను వెల్లపుచ్చుతున్నారు. కంపెనీని స్థాపించి, వాహనాల్లో కొత్త కొత్త మోడల్స్ తీసుకొస్తూ వాహనాల అమ్మకం పై మాత్రమే దృష్టి పెట్టి, లాభాలు గడిస్తున్న భవిష్ అగర్వాల్ వాహన లోపాలను సరి చేయడం, మరమ్మత్తుల నిర్వహణ పై మాత్రం దృష్టి పెట్టడం లేదని, వాహనదారులు విమర్శిస్తున్నారు. మొదట్లో వాహనాలని వినియోగదాలకు పరిచయం చేసే ముందు ఇంటి వద్దకే సర్వీస్ సౌలభ్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన భవిష్ అగర్వాల్ భవిష్యత్తు తాకిడి ని అంచనా వేయకుండా నే విఫలమయ్యారు. మాట ప్రకారం మొదటి సంవత్సరం మాత్రమే వినియోగదారుల ఇంటి వద్ద వాహన మరమ్మతులు నిర్వహించారు. తర్వాత కాలం నుండి ఆ పద్ధతిని మానుకొని వాహనాన్ని తమ యొక్క సర్వీస్ సెంటర్ కు తీసుకురావాలని




నిబంధన విధించారు. లేదా వెహికల్ బ్రేక్ డౌన్ అయిన చోటు నుండి గ్యారేజ్ కి కంపెనీ వారు తీసుకు వెళ్లాలంటే సంవత్సర ప్యాకేజీ అంటూ షరతులతో కూడిన నిబంధనలను విధించారు. అలా డబ్బులు వసూలు చేసినా.. వినియోగదారులకు మాత్రం చుక్కల చూపిస్తున్నారు అంటూ ఆక్రోశిషిస్తున్నారు. ఆన్లైన్లో కంప్లైంట్ బుక్ చేస్తే సర్వీసస్ స్లాట్ నంబర్ ఇవ్వడానికి రోజుల సమయం తీసుకుంటున్నారని, తరువాత వెహికల్ ని గ్యారేజ్ కి తీసుకువెళ్లిన నెలల తరబడి మరమ్మతుకు సమయం తీసుకొని విసిగించుతున్నారని అంటున్నారు.

హైదరాబాదు లాంటి మహా నగరాల్లో సైతం సర్వీస్ సెంటర్లు సరిపడా లేక ఉన్న సర్వీస్ సెంటర్ల లో విడిభాగాలు నిలువ లేవని, మెకానికుల కొరతతో, చిన్న చిన్న మరమ్మతులకు (రిపేర్లకు) వచ్చిన వందలకొద్దీ వాహనాలు నెలల తరబడి ఓలా సర్వీస్ సెంటర్లో వదిలివేసి వేచి చూడాల్సి వస్తుందంటున్నారు. ఇంటి వద్దకే సర్వీస్ ఉంటుంది కదా అన్న ఆలోచనతోనే వినియోగదారులు ఎక్కువగా ఈ వాహనాలని కొనడానికి ఇష్టపడ్డారు, కొన్నారు. కనీసం ఇంటి వద్ద సర్వీస్ ను తొలగించినా సర్వీస్ సెంటర్ లు అధికంగా తెరిచారా అంటే అదీ లేదు, హైదరాబాదు లాంటి మెట్రో నగరంలోనూ 15 కు మించి సర్వీస్ సెంటర్లు లేవు, ఉన్న సర్వీస్ సెంటర్ లలో విడిభాగాలు లేకపోవడం, మెకానికులు రిపేర్లు ఎక్కువగా చేయలేక వందల కొద్దీ వాహనాలు ఓలా సర్వీస్ సెంటర్ లోనే పడి ఉంటున్నాయి. దీంతో వినియోగదారులకు మరీ విసుగు చెంది వాహనాన్ని కొన్నది సర్వీస్ సెంటర్ లో ఉంచడానికా, లేక మేము తిరగడానికి అంటూ గొడవలకు సైతం దిగుతున్నారు. ఓలా సర్వీస్ సెంటర్లలో కానీ షోరూంలలో కానీ వారి ఉద్యోగులు వినియోగదారులతో ప్రవర్తించే ప్రవర్తన కూడా సరిగా ఉండడం లేదని అంటున్నారు. వీటన్నింటి పై భవిష్యగర్వాల్ ఏమాత్రం దృష్టి సారించకుండా , వినియోగదారులకు సర్వీస్ అందించే పరిస్థితి లేనప్పుడు సర్వీస్ సెంటర్లను థర్డ్ పార్టీ వారి కి ఇచ్చినా వినియోగదారులకు ఈ తిప్పలు ఉండవని అంటున్నారు. ఇప్పటికే భారత్ లో ఓలా డ్యామేజ్ అయిందని, ఇకనైనా సంస్థ వినియోగదారుల సమస్యల పై దృష్టి సారించాలని అంటున్నారు.



హయత్ నగర్ నుండి వచ్చిన సాయికుమార్ మాట్లాడుతూ వాహనం డిస్ప్లేలో సిస్టం ఇష్యూ అని చూపిస్తుందని, కస్టమర్ కేర్ లో స్లాట్ బుక్ చేస్తే 20 రోజులు పట్టిందని వాహనాన్ని గ్యారేజ్ కి తీసుకొస్తే మూడు నెలల సమయం పడుతుంది అని చెబుతున్నారనీ చెప్పారు. వాహనం కొని ఆరు నెలలు గడిచిందని, మూడు నాలుగు సార్లు రిపేర్ కు తీసుకువచ్చి విసిగిపోయానని, వాహనాన్ని ఫైనాన్స్ ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాను, డౌన్ పేమెంట్లు, ఈ ఎం ఐ లు అడగనని, వెహికల్ తిరిగి తీసుకొని ఫైనాన్స్ క్లోజ్ చేస్తే సరిపోతుందని అంటున్నారు.



మడికొండ నుండి వచ్చిన పవన్ తన వాహనాన్ని మరమ్మత్తుకై కస్టమర్ కేర్ లో కంప్లైంట్ చేయగా కంప్లైంట్ రిజిస్టర్ చేసుకుని అపాయింట్మెంట్ స్లాట్ ఇవ్వడానికి 15 రోజులు పట్టిందని, తర్వాత వాహనాన్ని తీసుకొస్తే సాఫ్ట్వేర్ ప్రాబ్లం అని, దాన్ని సరి చేయడానికి రెండు నెలలు సమయం పడుతుందని చెప్పారన్నారు.



యూనివర్సిటీ నుండి వచ్చిన మనోజ్ సాయి తన వాహనం బ్రేక్ పట్టేసిందని తీసుకువస్తే బ్రేక్ లివర్ పోయిందని, స్పేర్ పార్ట్స్ లేవని నాలుగు రోజుల తర్వాత వస్తుందని వెహికల్ ఉంచుకొని పంపించారని చెప్పారు. చిన్న పార్ట్ రెగ్యులర్గా ఉపయోగపడే బ్రేక్ లివర్ కూడా లేకపోతే ఇంకా సర్వీస్ సెంటర్లు ఎందుకని వాపోతున్నారు.

# అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి: కేటీఆర్

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): అడ్డగోలుగా పెంచిన బస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో బస్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలోనే నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు ఆర్టీసీ బస్సులో ఆర్టీసీ బస్సు భవన్ వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, స్థానిక ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో పాటుగా పలువురు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు,బస్ భవన్ చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే బస్ భవన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను నిరసిస్తూ బిఆర్ఎస్ తరఫున చలో బస్ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చామని తెలిపారు.

మహిళలకు ఉచితమని చెప్పి పురుషులకు టికెట్ ధరలు డబుల్ చేశారని విమర్శించారు. విద్యార్థుల బస్సు పాస్ ధరలు పెంచారని మండిపడ్డారు. ఇలా ధరలు పెంచితే సామాన్య కుటుంబం మీద భారం పడదా? అని ప్రశ్నించారు. ధరలు పెంచి మధ్యతరగతి కుటుంబాలకు పీకు తింటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే పెంచిన బస్ ఛార్జీలనును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,



పద్మారావు గౌడ్,ముషీరాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో పాటుగా పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆర్టీసీ ఎండి నాగిరెడ్డిని కలిసి పెంచిన చార్జీలు తగ్గించాలని బిఆర్ ఎస్ పార్టీ తరఫున లేక అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు ముఠా జై సింహ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలి

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్....

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని ముషీరాబాద్ఎమ్మెల్యే ముఠాగోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం

పెంచిన బస్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ చలో బస్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఎమ్మెల్యే ముఠా గోపాల్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జయసింహ, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బస్సులో ఆర్టీసీ క్రాస్ రోడ్ కి చేరుకున్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా బస్ చార్జీలను పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపిందని మండిపడ్డారు. ప్రయాణికుల ఇబ్బందులను పట్టించుకోని ప్రభుత్వం వారిపై అదనంగా భారం మోపడం ఏంటని ప్రశ్నించారు. సామాన్యులపై భారం మోపేలా పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గం డివిజన్ ప్రెసిడెంట్లు రాకేష్ కుమార్, శంకర్ ముదిరాజ్, శ్యామ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, వై శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి మరియు కార్యదర్శులు సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం

అబ్దుల్లాపూర్ మెట్ : బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ ఎస్.జి.ఎఫ్ హయత్‌నగర్ జోనల్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్, సెలక్షన్సను తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్ ప్రారంభించారు. క్రీడలను ప్రారంభించడం కబడ్డీ క్రీడాకారుడిగా తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహిస్తే విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతాయన్నారు.

## మాజీ మంత్రులు గంగుల, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు



బీసీ రిజర్వేషన్స్ పెంపుదల జీవోను హైకోర్టు కొట్టివేయడం తీవ్ర విచారకరం, దురదృష్టకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.చట్టసభలతో పాటుగా విద్యా,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతున్నదన్నారు.అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భాలలో మద్దతివ్వడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్, వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన "ఆపరేషన్ సక్సెస్,పేషంట్ డెడ్" అనే చందంగా కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా బీసీల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి రావాలనే కుట్ర,కాంక్షతోనే కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసమే బీసీ అస్త్రాన్ని ప్రయోగించి ఉపయోగించుకున్నదని చెప్పారు. అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీఓ తీసుకొచ్చి బీసీలను దగా చేశారని,ఆగం చేస్తున్నారని, బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.కులగణన సందర్భంగా జనాభాను 25లక్షలు తక్కువ చేసి చూపి

బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చంపేసిందని ఎంపీ వద్దిరాజు ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలకు మంచి జరగాలనే ఉద్దేశం, చిత్తశుద్ధి కాంగ్రెస్, బీజేపీలకు ఉన్నట్టయితే పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చడం రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పుతో పాటు జరుగుతున్న అన్యాయాలను బీసీలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని, తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఎంపీ రవిచంద్ర హెచ్చరించారు.

ఢిల్లీలో చేయాల్సింది ఇక్కడ చేయి మసిబూసి మారేడు కాయ చేయడం తగదన్నారు.పార్లమెంట్ సమావేశాలలో "ఓట్ చోర్"పై నెల రోజుల పాటు విలువైన సమయాన్ని వృధా చేశారని,కనీస ప్రస్తావన కూడా తేలేదని, వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదని ఎంపీ రవిచంద్ర కాంగ్రెస్ బీసీల వ్యతిరేక వైఖరిని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి 100మంది,అది నాయకత్వం వహిస్తున్న ఇండియా కూటమికి 300 మందికిపైగా ఎంపీలు ఉన్నారని, రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని తీసుకుపోయి ప్రధాని నరేంద్రమోడీపై వత్తిడి పెంచడం ద్వారా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని, సునాయాసంగా పాస్ అవుతదని వివరించారు.

బీసీ బిడ్డలంతా ఏకతాటిపైకి వస్తున్నారని,తమకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు తప్పదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శుభప్రద పటేల్, కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేగువేరా స్ఫూర్తితో సామ్రాజ్యవాదం పై పోరాడుదాం

## ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ....

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచంలో దోపిడీ లేని సమాజం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 39 సంవత్సరాలకే తనువు చాలించిన వీరుడు చేగువేరా అని, ఆయన జీవిత పాఠాన్ని నేటి యువత, విద్యార్థులు అధ్యయనం చేసి సమాజంలో అసమానతలు, దోపిడీ, పేదరికం లేని వ్యవస్థ కోసం పోరాడాలని ఎస్ఎఫ్ఐ – డివైఎఫ్ఐ నాయకులు సూచించారు. చేగువేరా 58వ వర్ధంతిని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ –డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యాలయంలో చేగువేరా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విజయ్ కుమార్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు




ఎస్.రజనీకాంత్, టి.నాగరాజులు పాల్గొని మాట్లాడారు. ప్రపంచ విప్లవకారుడు, సామ్రాజ్య వాదానికి సింహాస్వప్నం చేగువేరా అని అన్నారు. పదవులు కోసం పార్టీలు మారే ఈరోజుల్లో క్యూబా దేశానికి అత్యున్నత పదవి మంత్రి అయి ఉండి కూడా రాజీనామా చేసి బోలివియా స్వాతంత్ర్యం కోసం అమెరికా సైన్యంతో గెరిల్లా పోరాటాన్ని నిర్వహించాడని చెప్పారు.

ప్రస్తుతం ప్రపంచానికి వైద్యంలో వెన్నదన్నుగా క్యూబా నిలుస్తుందంటే చేగువేరా నాడు విద్య, వైద్యంపై చేసిన అసమాన కృషి కారణం అన్నారు. నేడు అమెరికా క్యూబా, వెనిజులా లాంటి దేశాలను అణచివేసేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. చేగువేరా స్ఫూర్తితో సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ వర్ధంతి సభలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎం.డి.జావేద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రాజు టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ సైకాలజిస్టులు, ఓయూ సైకాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వరల్డ్ మెంటల్ హెల్త్ డేను పురస్కరించుకుని ఓయూ ఆర్ట్స్ కళాశాలలో' మానవతా సంక్షోభాల సమయం మానసిక ఆరోగ్యం వాటాదారులను సమన్వయం చేయడం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ కాశీం, పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రాథమిక విద్యా స్థాయి నుంచే మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల్లో కలిగే ఆందోళనలకు పరిష్కారాలను చూపించవచ్చునన్నారు. మానసిక ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైక్రియాట్రిస్ట్ డా. ఎం వి ఆర్ శర్మ, ఓయూ సైకాలజీ విభాగం హెడ్ డా. స్వాతి,డా. అనుపమ, డా. శ్రీకృష్ణ, టిఏసిపి ప్యాట్రన్ డా. వృశాలి రెడ్డి, వైస్ ప్రసిడెంట్ శిల్పా పన్నాల, సెక్రటరీ పి. అంజన్ కుమార్, గీత, శోభా, అనుప్రియ, జాతీయ అవార్డు గ్రహీత డా. సరోజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## పదోన్నతుల సమస్యల పరిష్కరించాలంటూ వినతి

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన సీఏఎస్ ఇంటర్వ్యూల్లో పదోన్నతలు లభించిన పలువురు అధ్యాపకులు ఔటా ఆధ్వర్యంలో గురువారం ఓయూ రిజిస్ట్రార్ను కలిసి వినతి పత్రం అందజేశారు. యూనివర్సిటీ చత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 48 మంది అధ్యాపకులను సీఏఎస్ ఇంటర్వ్యూల్లో చిన్నచిన్న కారణాలతో రిజెక్టు చేశారనీ ఇది యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగేలా ఉందన్నారు. అధ్యాపకుల ప్రమోషన్స్ ఇంటర్వ్యూల్లో జరిగిన పొరపాట్లను వెంటనే సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలనీ ఔటా నాయకులు రిజిస్ట్రార్ను కోరారు. ఈ కార్యక్రమంలో ఔటా అధ్యక్షులు ప్రొ మనోహర్, జనరల్ సెక్రటరీ ప్రొ సురేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రొ. టి. గంగాధర్, జె. రామ్చుందర్, సురేష్, శ్రీనివాస్ నాయక్, డాక్టర్ నతానియేల్, అరవింద్, రామకృష్ణ, వెంకటేశ్వర్రావు. శివకుమార్ తదితరులున్నారు.



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### టిజిఈ జేఏసీ ప్రతినిధులు...

### రాష్ట్ర ముఖ్యకార్యదర్శి కి వినతి పత్రం.....

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనీ టి జి ఈ జెఎసి ప్రతినిధుల బృందం గురువారం సచివాలయం లో రాష్ట్ర ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు ను చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరి జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ప్రతినిధి బృందం కలసి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఏర్పాటు చేసి ఈ హెచ్ ఎస్ అమలు చేయాలని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామి మేరకు తక్షణమే ఒక డి.ఎ.ని విడుధల చేయలనీ కోరారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను సమావేశపరచి మిగిలిన సమస్యల పై చర్చించి పరిసకరించాలని కొరామన్నారు. సమస్యలను విన్న రాష్ట్ర ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు సానుకులంగా స్పంధించి పరిష్కారిస్తానాని హామి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమములో దామోదర్ రెడ్డి, వంగ రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సదానంద్ గౌడ్, కట్కం రమేష్, ముజీబ్ హుస్సేన్, కస్తూరి వెంకటేశ్వర్లు, బి.శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, దాస్య నాయక్, ప్రేమ్ తధితర నాయకులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే.....

### 14 బీసీ సంఘాల తీవ్ర నిరసన....

### స్టే, బీసీల నోటి కాడ ముద్ద లాక్కోవడమే: ఆర్ కృష్ణయ్య

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): నాలుగు వారాలు ఎన్నికలు వాయిదా వేస్తూ కోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని, ఇది బీసీల నోటి కాడ అన్నం ముద్దను లాక్కోవడమే నని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మండిపడ్డారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు లకు వ్యతిరేకంగా నాలుగు వారాలు ఎన్నిక వాయిదా వేయడం పట్ల 14 బీసీ సంఘాలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశాయి. కోర్టు స్టే ఇచ్చిన తర్వాత 14 బీసీ సంఘాలు ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన విలేకరుల సమక్షంలో మాట్లాడారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను తీవ్రస్థాయిలో ఖండించారు. రోజు వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తుంది అని అన్నారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించిందనీ, చాలా వాదాలను విన్నాక ఇలా స్టే ఇవ్వడం బాధాకరం అని అన్నారు. రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు, పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇది చాలా అన్యాయం అని అన్నారు. బీసీలను అవమానపరిచారని దీనికి భారీ మూల్యం చెల్లిస్తారని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఉన్నత న్యాయస్థానాలు వరుసగా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నందున దీనికి ప్రధానంగా జడ్జీ లలో బీసీ ఎస్సీ ఎస్టీలు లేకపోవడమే ప్రధాన కారణం అని, హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జీ ల నియామకాల్లో ఈ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, గుజ్జసత్యం, నీల వెంకటేష్ అల్లంపల్లి రామకోటి అనంతుల రామమూర్తి గౌడ్, టీ. రాజకుమార్, రాజు నేత చెరుకు మణికంఠ, లింగయ్య యాదవ్, పగిలిన సతీష్, రాందేవ్ మోడీ, ఆంజనేయులు పాల్గొన్నారు.



## చెరువు పాత కాలువ ను మరమ్మత్తులు చేసి, సొంత ఖర్చుతో బాగు చేసిన యువకుడు: బూర యాదగిరి

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 9 : రాజన్న సిరిసిల్ల జిల్లా రగుడు మైసమ్మ కుంట 11 ఎకరాల చెరువు 130 ఎకరాల భూమి సాగు అవుతుంది, ఈ చెరువు పై 80 మంది రైతులు ఆధారపడి ఉన్నారు. అట్టి చెరువుకు మిషన్ భగీరథ పనుల వలన చెరువు కాలువ కనుమరుగైంది. వర్షాకాలంలో చెరువులోకి నీరు రాకపోవడంతో, సాగు చేసుకునే రైతులకు ఇబ్బందికరంగా మారింది. అట్టి విషయం గ్రహించిన రగుడు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బూర యాదగిరి తన సొంత ఖర్చులతో చెరువు కాలువలను మరమ్మత్తులు చేసి, స్థానిక రైతులతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించి చెరువు కాలువకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించి చెరువులోకి వర్షపు నీరు వచ్చేలా చేశారు. బూర యాదగిరి ని అందరూ ఆదర్శంగా తీసుకొని, యువతకు ఆదర్శంగా నిలవాలని స్థానిక రైతులు తెలిపారు.



## వేములవాడ యూనియన్ బ్యాంకు ఎదుట మందు డబ్బలతో నిరసన

వాయిస్ టుడేబీరాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 9: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ని యూనియన్ బ్యాంక్ ముందు కోనాయపల్లి గ్రామ మహిళలు పురుగుమందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని మహిళా పొదుపు సంఘాలకు చెందిన ఈ మహిళలు, తాము తీసుకున్న రుణాలను ఇప్పటికే చెల్లించినప్పటికీ, బ్యాంక్ అధికారులు మళ్లీ చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మహిళలు తెలిపారు. తాము రుణాల మొత్తాన్ని మెప్మా ప్రతినిధికి చెల్లించినట్లు ఆధారాలు ఉన్నాయని, అయినా కూడా తమపై తిరిగి బకాయి ఉన్నట్లుగా చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కోనాయపల్లి పరిధిలోని కొన్ని మహిళా సంఘాల్లో నగదు గోల్‌మాల్ జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులపై అధికారులు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. గత వారం రోజులుగా మెప్మా మరియు బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఆడిట్ తనిఖీలలో కొన్ని లోపాలు తేలినట్లు సమాచారం. ఆడిట్ అనంతరం తేలిన బాకీ సొమ్మును చెల్లించాలని అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో మహిళలు బ్యాంక్ ముందు నిరసనకు దిగడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## రాజన్న ఆలయం పై వదంతులు నమ్మవద్దు




### ఆలయ ఈవో ఎల్. రమాదేవి

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాబీఅక్టోబర్ 9 రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయం మూసివేస్తారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్పందించారు. ఈ వార్తలన్నీ అవాస్తవమని, ఏదైనా అధికారిక ప్రకటన ఉంటే ప్రెస్ నోట్ ద్వారా తెలియజేస్తామని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఆలయంతో పాటు అనుబంధ దేవాలయమైన భీమన్న గుడిలో అభివృద్ధి, విస్తరణ పనులు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు.

## యువకుడి పై కత్తితో దాడి, తీవ్ర గాయాలు

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 9 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలో గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద పెద్దూర్ చెందిన కొంపెల్లి భాను ప్రకాష్ పై గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని స్థానికులు వెంటనే సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది. హత్యకు గల కారణాలు అక్రమ సంబంధం అని తెలుస్తుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.



## బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 9 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఎం. హరిత అకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులు, సిబ్బంది, హాజరు, రిజిస్టర్, ఫార్మసీ, తదితర అంశాలపై ఆరా తీశారు. స్థానిక డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఉత్సవంతంగా కొనసాగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 9బీ స్థానిక ప్రకాశం స్టేడియంలో ,నిన్న మొదలైన 69వ పాఠశాలల ఎస్ జి ఎఫ్ జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్69వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాఠశాలల క్రీడా పోటీల విజేతల వివరాలు ప్రకటించడం జరిగింది. అండర్ 17 బాలుర విభాగంలో కబడ్డీ మొదటి బహుమతి ఇల్లందు,ద్వితీయ స్థానం అశ్వారావుపేట, తృతీయ స్థానం కొత్తగూడెం జోన్లు దక్కించుకున్నాయి. అదేవిధంగా ఖోఖో క్రీడలో ప్రథమ బహుమతి అశ్వారావుపేట, ద్వితీయ బహుమతి కొత్తగూడెం, తృతీయ బహుమతి పాల్వంచ జోన్లు దక్కించుకోగా, వాలీబాల్ క్రీడలో పాల్వంచ ప్రథమ బహుమతి ఇల్లందు ద్వితీయ బహుమతి కొత్తగూడెం తృతీయ బహుమతులు దక్కించుకున్నాయి.



అండర్ 17 బాలికల విభాగంలో కబడ్డీ క్రీడలో. ఇల్లందు ప్రథమ బహుమతిని అశ్వారావుపేట ద్వితీయ బహుమతిని భద్రాచలం తృతీయ బహుమతిని, ఖో ఖో క్రీడలో భద్రాచలం ప్రథమ బహుమతిని అశ్వారావుపేట ద్వితీయ బహుమతి ఇల్లందు తృతీయ బహుమతిని దక్కించుకుకోగా, వాలీబాల్ క్రీడలో ప్రథమ బహుమతి ని అశ్వారావుపేట ద్వితీయ బహుమతి ఇల్లందు తృతీయ బహుమతి భద్రాచలం దక్కించుకున్నాయి.

అండర్ 14 బాలుర విభాగంలో కబడ్డీ క్రీడలో పాల్వంచ మొదటి బహుమతి, అశ్వరావుపేట ద్వితీయ బహుమతి, పినపాక తృతీయ బహుమతి ఖో. ఖో. విభాగంలో అశ్వరావుపేట మొదటి బహుమతి పాల్వంచ ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి దక్కించుకున్నాయి. వాలీబాల్ లో పాల్వంచ మొదటి బహుమ ఇల్లందు ద్వితీయ బహుమతి కొత్తగూడెం జోన్లు తృతీయ బహుమతి దక్కించుకున్నాయి..

అదేవిధంగా అండర్ 14 బాలికల విభాగంలో వాలీబాల్ క్రీడలో ప్రథమ బహుమతిని పాల్వంచ ద్వితీయ బహుమతిని అశ్వరావుపేట ద్వితీయ బహుమతి ఇల్లందు జోన్లు దక్కించుకోగా బాలికల కబడ్డీ క్రీడలో ప్రథమ బహుమతిని ఇల్లందు ద్వితీయ బహుమతి పాల్వంచ తృతీయ బహుమతి అశ్వరావుపేట దక్కించుకోగా, ఖో ఖో క్రీడలో ప్రథమ బహుమతిని ఇల్లందు, ద్వితీయ బహుమతిని భద్రాచలం తృతీయ బహుమతిని అశ్వరావుపేట జోన్లు దక్కించు కోవడం జరిగినది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి డిఇఓ నాగలక్ష్మి డిప్యూటీ ఎస్ఓ పరంధామ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులైన సీత,సుజాత, బుగ్గ వెంక టేశ్వర్లు, భావ్ సింగ్ లక్ష్మణ్,శేఖర్, అనిల్ పాల్గొన్నారు.




## మార్కండేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణనికి ఏర్పాట్లు ప్రారంభం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 9 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం పునర్మాణాని కి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి, జయంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనున్నది. అని సమితి కన్వీనర్ మోరా శ్రీనివాస్ చెప్పారు. దేవుడు ముందు అందరూ సమానమేనని, ఒక్క రూపాయి సమర్పించిన పుణ్యం లభిస్తుందని తెలిపారు. త్వరలోనే నిధి సమర్పణ ప్రారంభం కానున్నది. అధికారిక తేదీలను ప్రకటించనున్నారు అని తెలిపారు.

## ప్రైవేట్ చిట్టీలు నడిపిన వ్యక్తి చిట్టి అమౌంట్ చెల్లించనందుకు జైలు శిక్ష




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 9: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రైవేటు చిట్టి లు నడిపి మోసం చేసిన వ్యక్తికి ఐదు సంవత్సరముల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా కొత్తగూడెం బస్తి చెందిన ఎండి. నిజాముద్దీన్ స్థానికంగా గంగాభిషన్న భస్టికి చెందిన జక్కుల వెంకన్న తన కుటుంబంతో గత కొన్ని సంవత్సరంల నుండి నివాసం ఉన్నందున పరిచయాలు బాగా పెరిగినందున మనిషికి రూ.ఒక లక్ష, రూ .ఒకటిన్నర లక్ష విలువగల చిట్లి లు నిర్వహించాడు తనతో పాటు ఎల్.సుధ,పరపతి ,లక్ష్మణ్ రెడ్డి, పేరం నరేష్ , కోలా, సాల్మన్ రాజు, పరపతి వీరబాబు, మణమ్మ ,పెరుమాళ్ళ నాగేశ్వరరావు మరికొందరు మొత్తం 20 మంది కలిసి అతని వద్ద చిట్టీలు వేయించుకొని ఎటువంటి బాకీలు లేకుండా చెల్లించినప్పటికిని మొత్తం రూ.16, 41,000/- చెల్లించకుండా మోసం చేసి పారిపోయాడని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్ ఐ. జి.తిరుపతికి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకోగా అప్పటి ఇన్స్పెక్టర్ కే. కుమారస్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం జక్కుల వెంకన్న పై నేరం ఋజువు కాగా సెక్షన్ 420 ఐ.పి.సి. ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ.3,000/- ల జరిమానా, సెక్షన్ 5 తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,1999 ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారగార శిక్ష రూ .3000/- ల జరిమానా మొత్తం 6000 జరిమానా చెల్లించాల్సిందిగా తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించారు .కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ నేరేడు వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి కె.వీరన్న లు సహకరించారు.

## హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మరియు సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు

### హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 10 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంల తేదీ 07-10-2025 రోజున మధ్యాహ్నం 12:30 గంటలకు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చిట్టంపల్లి సురేష్, అనునతడు వచ్చి డ్యూటీ లో ఉన్న డాక్టర్స్ ను మరియు సిబ్బందిని బూతులు తిట్టి అసభ్యంగా ప్రవర్తించి విధులకు ఆటంకపరిచి, డాక్టర్స్ యొక్క ఫోటోలు సోషల్ మీడియా లో అప్లోడ్ చేసి చెడుగా మాట్లాడినాడని ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన దరఖాస్తుపై హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి పై నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకపరిచిన, భౌతిక దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అబ్దుల్ హలీమ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా



విజయవాడ రూరల్, వాయిస్ టుడే అక్టోబర్ 9: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఆజాద్ ముస్లిం కమిటీ సెంట్రల్ యూత్ అధ్యక్షుడు మొహమ్మద్ సూరజ్ భాష ఆధ్వర్యంలో కండ్రిక ప్రాంతానికి చెందిన అబ్దుల్ హలీమ్ భాయ్ తో మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది అనంతరం మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలలో నేను భాగస్వామ్యుడు ను అవుతానని కమిటీలో జాయిన్ అవ్వడం జరిగింది జాయిన్ అయినా అబ్దుల్ అలీమ్ ను ఆజాద్ ముస్లిం కమిటీ సెంట్రల్ నియోజకవర్గ యూత్ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గంలో యాక్టివ్ గా ఉండే వ్యక్తి సభ భావం కలిగిన వ్యక్తి అబ్దుల్ అలీమ్ మా కమిటీ లో జాయిన్ అవ్వడం చాలా సంతోషకరమైన విషయం ఆయనకు తగిన బాధ్యతలు అప్పజెప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు కమిటీలో ప్రతి ఒక్కరు సేవా భావం కలిగిన మైనార్టీ పెద్దలను మహిళా సోదరీమణులను మైనార్టీ యువతను కమిటీలో జాయిన్ చేసే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సభ్యత్వం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు దీనివలన మరింత మంది మైనార్టీ పేద వర్గానికి సహాయం చేసే దానికి అవకాశం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సిలార్ బేగ్ , సెంట్రల్ యూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ,తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## అండర్ 19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి శ్రీనిధి ఎంపిక

### శ్రీనిధికి శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల ఉపాధ్యాయ బృందం

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 10 హుస్నాబాద్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం టి జి మోడల్ స్కూల్ ముల్కనూర్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిఇసి చదువుతున్న విద్యార్థిని శ్రీనిధి రాష్ట్ర స్థాయి అండర్-19 ఇంటర్ కాలేజీ కబడ్డీ క్రీడలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ హర్జత్ కౌర్ అన్నారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరచిన శ్రీనిధి తన వేగం, చాకచక్యం ఆటలో చూపిన పట్టుదలతో జట్టులో చోటు సంపాదించిందని,ఆమె ప్రతిభను గుర్తించిన క్రీడా అధికారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. పాఠశాల పిడి రమ్య యాదవ్, ఉపాధ్యాయ బృందం,సహ విద్యార్థులు అభినందిస్తూ "శ్రీనిధి కృషి , క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఆదర్శం" అన్నారు. గ్రామస్థులు కూడా శ్రీనిధి విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఆమె భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ తెలంగాణకు కీర్తి తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

## రాజన్న సన్నిధిలోని దర్గాను వెంటనే తొలగించాలి: భారతీయ జనతా పార్టీ



వాయిస్ టుడే బీరాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 9 : రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ప్రతాప్ పార్టీ ఆదేశాల మేరకు శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్శనాలను బంద్ చేస్తామనడం పేదల దేవుడు రాజన్న ను ప్రజలకు దూరం చేయడమేనని అని రామకృష్ణ ప్రతాప్ అన్నారు. దేవాలయంలో ఉన్న దర్గా ను తొలగించాలని రాజన్న దర్శనాలను నిలిపివేసిన, దర్గాను తొలగించకపోయిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హిందువులందరితో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జింక అనిల్ ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్ నర్సింగ్ గోజ్ శంకర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 10 అక్టోబరు 2025






# బాలవికాస స్వచ్ఛంద సంస్థ సేవలు వెలకట్టలేనివి

**బాలవికాస మహిళా సంఘం వార్షికోత్సవ మహాసభ**

**ముఖ్యఅతిథిగా సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 10 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయములో బాలవికాస మహిళా సంఘం వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, పురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించామని ఎన్నో కుటుంబాలను ఆర్థిక పరంగా ఆదుకుందన్నారు కరోనా సమయంలో కూడా ఎంతోమందికి ఆక్సిజన్లు అందించిందన్నారు, హుస్నాబాద్ లో కూడా మూడు వాటర్ ప్లాంట్ లు నిర్వహిస్తున్నామని అన్నారు. వృద్ధులకు,అనాదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. బాలవికాస మహిళ గ్రూప్ సభ్యులకు సైబర్ నేరాల గురించి మహిళలకు రక్షణ చట్టాల గురించి ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. బాలవికాస అధినేత బాలక్క ఎన్నో అవార్డులు అందుకున్నారని దేశమంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస రాష్ట్ర కోఆర్డినేటర్ అమూల్య, ప్రోగ్రాం మేనేజర్ లత, హుస్నాబాద్ ఆఫీస్ మేనేజర్ జ్యోతి, కోఆర్డినేటర్ నిర్మల పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల ఆహ్వానం: ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-09 వాయిస్ టుడే: తెలంగాణలోని ఇరవై ఆరు ఇరవై రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ జారీ చేయబడిందని ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు మూడు లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ పెద్దపెల్లి వద్ద దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు ఇరవై ఒకటి సంవత్సరాలు ఉండాలన్నారు. దరఖాస్తులు దాఖలు చేయడానికి మూడు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, విద్య ధ్రువీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ దరఖాస్తు, కలిగి ఉండాలని తెలిపారు. చివరి అక్టోబర్ పద్దెనిమిదవ తేదీ రెండు వేల ఇరవై ఐదు వరకు సంబంధిత డి పి ఈ ఓ కార్యాలయాలు కమిషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడతాయి. రాష్ట్రంలో ఏ మద్యం దుకాణానికైనా కమిషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చుని, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లకు 8712658819 సంప్రదించాలని తెలిపారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

తొర్రూరు, అక్టోబర్ 9 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గురువారం ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామనర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని, దానికోసం ప్రతిరోజు కొంత సమయం వెచ్చించి వ్యాయామం చేయాలని, ధ్యానం, నడక, సరైన టైం కి నిద్రపోవడం, మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటామన్నారు. ఈమధ్య పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువ అవుతుందని, దానివల్ల మానసికంగా దెబ్బతింటున్నారని, యువత ఈ వయసులో మంచి ఆరోగ్యంగా ఉండి కష్టపడి చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

వరల్డ్ సైట్ డే సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేసి, కండ్లు గురించి తగు జాగ్రత్తలు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, స్కూల్ ఇన్చార్జి హెచ్ ఎం ఎల్ల గౌడ్, ఉపాధ్యాయులు సంజయ్ కుమార్, రాజు, లయన్ శోభ రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల అధినేత ఎర్రం శెట్టి మునిందర్ బిజెపిలో చేరిక

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-09 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ విద్య సంస్థల అధినేత ఎర్రం శెట్టి మునిందర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్ సాన్వి డిఫెన్స్ అకాడమీ అధినేత మునిందర్ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మునీందర్ కు జిల్లా పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నిష్ణాతులైన కార్యకర్తలు కలిగిన పార్టీ అని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని భారతదేశం కోరుకుంటుందని రానున్న రోజుల లో పార్టీ ప్రతిష్టకు సీనియర్ నాయకుల నాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు, సీనియర్ నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్, శాతరాజు రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము చిన్న తిరుపతి యాదవ్, కొల్లూరి సంతోష్, లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## సాగర్ జలాశయానికి స్వల్పంగా కొనసాగుతున్న వరద

**ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

నాగార్జునసాగర్ అక్టోబర్ 9 వాయిస్ టుడే ప్రతినిధీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు కొనసాగుతుంది,గురువారం సాయంత్రానికి,ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి ఇన్ ఫ్లో 83,207, వేల క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టు కు వస్తుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు నాలుగు క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి 32400,నీటిని విడదాలచేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ప్రస్తుతం నీటిమట్టం 590 అడుగులు ఉంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో 312.0450,నీటిమట్టం ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10,040,క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 7,272,క్యూసెక్కులు జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,495.క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ,వరద కాలువ నీటిని నిలిపి వేశారు,ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో 83,207,వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,జలాశయం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉండడంతో ఎగువ నుంచి జలాశయానికి వస్తున్న మొత్తం నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# జెసిబితో తాడిచెట్టు తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి: గౌడ సంఘం నాయకులు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-09 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం చిన్నకల్వ గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ పక్కన పెద్దమ్మ తల్లి దేవాలయం వెళ్లే కెనాల్ త్రోవకు అనాదిగా గీత వృత్తి చేసుకుంటూ జీవనాధారం పొందుతున్న సుమారు యాభై తాటి చెట్లను జెసిబి తో తొలగించారు. వివరాల్లోకి వెళితే చిన్న కల్వల గ్రామానికి చెందిన గీత కార్మికులు గీత వృత్తిని నమ్ముకుని తాటి ఈత చెట్లు గీస్తూ జీవనాధారం పొందుతూ బతుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని అనేక మంది పట్టదారులు వారి సొంత భూములలోని చెట్లను తీసివేస్తుండగా గీతా కార్మికులు గత మూడు సంవత్సరాల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం కింద గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ గట్టుపై హరితహారం కార్యక్రమం ద్వారా తాటి ఈత చెట్లను నాటడం జరిగింది. ఈ క్రమంలో ఆ ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్ యజమాని శ్రీనివాసరెడ్డి తన కొడుకు పెళ్లికి పార్కింగ్ స్థలానికి అవసరంగాను ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న దాదాపుగా యాభై పై చిలుకు తాటి ఈత చెట్లను యంత్రాల సహాయంతో ధ్వంసం చేసి తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న గీతా కార్మికులు జరిగిన అన్యాయం పై ప్రశ్నించగా తమకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ, మీకు చేతనైన పని చేసుకోమని గీతా కార్మికులను దుర్భాషలాడి భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. వెంటనే గీత కార్మికులు స్థానిక సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ సంప్రదించి కేసు నమోదు చేయడం జరిగింది. అయినప్పటికీ శ్రీనివాసరెడ్డి తీరు మార్చుకోక పొగా మీకు వీలైన చోట కేసు చేసుకోమని చెప్పి దురుసుగా ప్రవర్థించడం జరిగింది. విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ప్రాంతంలో తీసేసిన తాడి,ఈత చెట్లతో ఆ ప్రాంతమంతా ఎడారి దిబ్బను తలపిస్తున్నట్లుగా ఉందని,మోకు దెబ్బ నాయకులు పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని చూసి నిర్ఘాంత పోయిన మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు వెంటనే స్థానిక ఎక్సైజ్ సిఐ గురునాథ్ రాథోడ్ ఫిర్యాదు చేశారు. అదే విధంగా స్థానిక ఎంపీడీవో ఆఫీస్ లో ఎన్ఆర్ఈజీఎస్ చెట్లను తొలగించడం పై ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే కలగజేసుకొని నిందితున్ని కఠినంగా శిక్షించి గీతా కార్మికులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చేయాలని ,అదే విధంగా బాధితుడికి తగిన శిక్ష పడేవిధంగా చర్య తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం చిన్న కల్వల మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్, సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లందుల అంజిబాబు గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు జక్కే విష్ణువర్ధన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు మహేష్ గౌడ్, జిల్లా యూత్ కార్యదర్శి అఖిలేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్ గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ మండల నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు బండి సర్వయ్య గౌడ్, బండి మల్లికార్జున్ గౌడ్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు స్థానిక సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది..



## ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

రామకృష్ణాపూర్ అక్టోబర్ 9 (వాయిస్ టుడే): ఓటు చోరీకి వ్యతిరేకంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దె రాగడి,అమ్మ గార్డెన్ లో ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శిపిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్ ,నాయకులు గాండ్లసమ్మయ్య, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ గత పార్లమెంట్ ఎలక్షన్ లో ఓటు చోరీకి ఎలా పాల్పడిందో ,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన" ఓట్ చోరీ" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా ప్రయత్నం చేయాలని, టీపీసీసీ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఓటుచోరీ తోనే మూడోసారి బిజెపి అధికారం లోకి వచ్చిందని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తు ఎలక్షన్ కమిషన్ ను తన గుప్పిట్లో పెట్టుకుందని, రాజ్యాంగబద్ధ సంస్థలపై పెత్తనం చెలాయిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఓటు చోరీ బిజెపికి ఎలక్షన్ కమిషన్ కు మింగుడు పడడం లేదని, అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మెట్ట సుధాకర్, గోపతి బానేష్, గోపు రాజం ,బొద్దుల ప్రేమ్ సాగర్, ఎర్రబెల్లి రాజేష్ ,ఆకుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎజిఎం (ఫైనాన్స్) కే.హన సుమలతకి సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 9: కొత్తగూడెం ఏరియాలో గురువారం న కొత్తగూడెం ఏరియా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ నందు ఎజిఎం గా విధులు నిర్వహిస్తూ తేదీ.31.08.2025 న పదవీవిరమణ పొందిన కే. హన సుమలత కి కొత్తగూడెం ఏరియా జిఎం జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్ఛం, శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కే. హన సుమలత సింగరేణి ఫైనాన్స్ విభాగములో చేసిన సేవలను గుర్తుచేసుకొని వారు, వారి దగ్గరకు వచ్చిన ఫైల్ ను క్షుణ్ణంగా చదివి, పరిశీలించిన తరువాతే ప్రతి ఫైల్ క్లియర్ చేసే వారిని, వారి దగ్గర క్లియర్ అయిన ఫైల్ క్లియర్ కాకుండా మరలా తిరిగి వచ్చిన సందర్భాలు చాలా తక్కువ అని ఈ సందర్భంగా వారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తో పాటు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మానసిక వికలాంగుల సేవా కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-09 వాయిస్ టుడే : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వికాసం మానసిక వికాలంగుల కేంద్రంలో జడ్జి దుర్గం గణేశ్ వికలాంగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ మానసిక వికలాంగులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు మాడురి ఆంజనేయులు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, ఐకేపీ ఎపియం ఆషాఢపు కనుకయ్య, సిసిలు శ్రీధర్ స్వామి, అరుణ, లలిత, ధర్మేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి

**PDSU తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 9: కేయూ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025-26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపింది అని అన్నారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారు. రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా ఇప్పుడు 800కు ఐ యు డి ఎఫ్ ఫీజు గతంలో 60 ఉండగా ఇప్పుడు 300 కు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఫీజు గతంలో 50 ఉండగా ఇప్పుడు 200 కు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 గతంలో మాదిరిగానే యధావిదంగా కొనసాగిస్తున్నారు. గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా ఆ ఫీజులు అన్ని కలిపి 3,250 కి పెంపుదల చేశారు. గతం కంటే ఒకేసారి ఒక్కో విద్యార్థిపై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుంది. ఒకేసారి ఇంత భారీ మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేనటువంటి ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరికాదని తక్షణమే ప్రభుత్వం పున:ర ఆలోచించి ఫీజుల భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# భారత్ వికాస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బృందగీతల పోటీలు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 09: విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తూ వారిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పనిచేస్తున్న కృషి అభినందనీయమని, వరంగల్ జిల్లా విద్యాశాఖది కారి బి రంగయ్య నాయుడు అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ బృందగానాల పోటీలు వరంగల్ దేశాయిపేట రోడ్ లోని నాగార్జున ప్రైమ్ స్కూల్ లో జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన అయన మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు, వివిధ రంగాలలో పరిణితి సాధించాలని అన్నారు. బి వి పి వరంగల్ శాఖ అధ్యక్షుడు డా. సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రారంభంలో ముఖ్యఅతిథిగా హాజరైన బివిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 బ్రాంచీలు వెయ్యి మంది సభ్యత్వం కలిగి ఉందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, రక్తహీనత గల విద్యార్థులకు అనిమియా పరీక్షలు, అంగవైకల్యం గ లవారికి కృత్రిమ ఆయావయవాల పంపిణి, విద్యార్థులకు క్విజ్ పోటీలు, దేశభక్తి పోటీలు లాంటి సేవ కార్యక్రమాల ను తమ్ము నిర్వహిస్తున్నట్లు శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా హాజరైన బివి పి బృందగీతాల కన్వీనర్ యన్ సదశివ రెడ్డి, బివిపి జిల్లా కోఆర్డినేటర్ ప్రో. గుర్రపు దామోదర్, వరంగల్ జిల్లా వడప్స అధ్యక్షులు ఆడెపు శ్యామ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పోటీలలో 4 ప్రభుత్వ పాఠశాలలు 10 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 160 విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా నితీష్ చంద్ర, డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, ఏ మోహన్ రావు లు వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి వి పి భాద్యులు కే సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, వి సి రామారావు, చంచల్ అగర్వాల్, కమలా మనోహర్, నాగార్జున కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు**

– హిందీ సంస్కృతి విభాగంలో ప్రధమ నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హై స్కూల్, తృతీయ సెంట్ పీటర్ పబ్లిక్ స్కూల్, కన్సోలేషన్ మర్కాజి స్కూల్ గెలుచుకున్నారు. ప్రాంతీయ భాష జానపద విభాగంలో ప్రధమ నాగార్జున నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హైస్కూల్, తృతీయ శారద హై స్కూల్, కన్సోలేషన్ సరస్వతీ విద్యాలయం గెలుచుకున్నారు.




## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన ఏ వి వి విద్యార్థినీ

వరంగల్ (వాయిస్ టుడే ) అక్టోబర్ 9 : మహబూబాబాద్‌లో నేటి నుండి జరిగే అండర్ 19 రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ టోర్నమెంట్ కు ఏ వి వి జూనియర్ కాలేజ్ లో సి ఈ సి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వైష్ణవి సెలెక్ట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ చందా విజయ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ విజేందర్ రెడ్డి వైష్ణవి సన్మానిస్తూ ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయలు ఇవ్వడం జరిగింది. విద్యార్థిని వైష్ణవి నీ కాలేజీ స్టాఫ్ అనిత,సంజీవ, యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే శ్రీనివాసరావు,శ్రీధర్, శ్రీనివాస్, చండీశ్వర్ ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి విద్యార్థిని అభినందించారు .

## సైబర్ నేరస్థుడి అరెస్టు



దుమ్ముగూడెం: బిహార్ రాష్ట్రానికి చెందిన ఓ సైబర్ నేరస్థుడిని గురువారం అరెస్టు చేసినట్లు దుమ్ముగూడెం సీఐ టి.వెంకటప్పయ్య తెలిపారు. ఆయన కథనం మేరకు... బిహార్ రాష్ట్రం కతిహార్ జిల్లా గఫర్‌టోలి 3వ వార్డు, సిమారియా గ్రామానికి చెందిన అక్తర్ ఆలీఖాన్(33)తో పాటు మరో ముగ్గురు ఈ నెల 8న పెదనల్లబెల్లి వచ్చారు. పాత ఫోన్లకు కొత్త ప్లాస్టిక్ వస్తువులు ఇస్తామంటూ ద్విచక్ర వాహనాలపై గ్రామ పరిసరాల్లో తిరుగుతున్నారు. వాహన తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బందిని గమనించిన నిందితులు లక్ష్మీనగరం రోడ్డు వైపు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంటాడి నిందితుల్లో ఒకరైన అక్తర్ ఆలీఖాన్‌ను పట్టుకున్నారు. ప్లాస్టిక్ వస్తువులను అమాయక ప్రజలకు ఇచ్చి వారి నుంచి పాడైన పాత సెల్‌ఫోన్లను సేకరించి బీహార్ తీసుకెళ్తామని నిందితుడు విచారణలో వెల్లడించాడు. అక్కడ వీటిని తన్వీర్, హలీమ్‌లకు ఇస్తామని, వీటి ఐఎంఈఐ నెంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ వంటివి మార్చి సైబర్ నేరాలకు ఉపయోగిస్తామని చెప్పారు. నిందితుడి నుంచి 150 పాత మొబైల్స్, ప్లాస్టిక్ సామగ్రి, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు. అక్తర్ ఆలీఖాన్‌ను న్యాయస్థానానికి పంపారు.

# 42వ డివిజన్‌లో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమం

**– సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 09 : కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ ఓటు చోరీ పై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నారని దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తున్నారని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గురువారం 42 వడివిజన్ రంగసాయిపేటలోని బొడ్రాయి సెంటర్ వద్ద ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశాల మేర, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ సూచన మేరకు 42వ డివిజన్లో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఓటు చోరీపై ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, డివిజన్ నాయకులు బొలుగొడ్డు అనిల్, జింక రమేష్, కర్ర కుమార్, మజ్జిగ తిరుమల్, వనం వేణు, శంకేసి అనిల్, ఆవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల చంద్రమౌళి, సయ్యద్ బషీర్, విలాసాగరం సంధ్య, కందగట్ల మమత, చిట్ల హేమలత, కానుకంటి పద్మ, బక్కి కల్పన, బజ్జూరి నిర్మల, వనం లావణ్య, దామెరుపుల రజిత, చిట్ల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం మహ్మదాపురం గ్రామ కమిటీ ఎన్నిక

**అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వన్నె రాజు, నెదురు రాజశేఖర్**

నర్సంపేట/ వాయిస్ టుడే అక్టోబర్ 09: వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం మహ్మదాపురం బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్ ల సమక్షంలో గురువారం ఎన్నుకోవడం కోవడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నన్నె రాజు, ఉపాధ్యక్షులుగా కరట్లపెల్లి అరవింద్, మురహరి రాంబాబు, పాలడుగుల రాజేందర్, మోటం రాజు, కార్యదర్శులుగా రేగుల రవి, పొన్నం రాంబాబు, ఎద్దు రమేష్ లను ఎన్నుకున్నారు.



## పొగాకురహిత సమాజం నిర్మించాలి

తొర్రూరు, అక్టోబర్ 9 వాయిస్ టుడే : పొగాకు రహిత సమాజంకోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ బి నందనాదేవి అన్నారు. పొగాకు వల్ల కలిగే అనర్థాలపై వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ నందనాదేవి మాట్లాడుతూ పొగాకు, వాటి ఉత్పత్తులను వాడడంవల్ల 60రకాల క్యాన్సర్ల బారిన పడే అవకాశముందన్నారు. ప్రపంచంలో క్యాన్సర్ ద్వారా మరణిస్తున్న వారిలో 25 శాతం మందికి పొగాకు కారణం అవుతోంది. ప్రతి ఏటా 10 లక్షల మంది పరోక్షంగా సిగరెట్ పొగ పీల్చడం ద్వారా మరణిస్తున్నారు. అగ్ని ప్రమాదాలకు అనేకసార్లు సిగరెట్లు కారణమవుతున్నాయి. పొగాకు వాడకం వల్ల సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది%శ్రీ% పొగాకు తాగే వారిలో సాధారణ పౌరుల కన్నా 22 రెట్లు ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. దంత వైద్యురాలు మీరాజ్ మాట్లాడుతూ పొగాకును సిగరెట్ మరేదైనా రూపంలో తీసుకుంటే ప్రమాదకర జబ్బులు వస్తాయన్నారు. పంటిపై ఎనామిల్ దెబ్బతింటుందని, నోటిలో పుండ్లు ఏర్పడతాయి అన్నారు. పొగాకు తరచుగా తీసుకుంటే నోటి, గొంతు క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. యువత, విద్యార్థులు పొగాకు మత్తుపదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, కానిస్టేబుల్ రవీందర్, ఎం ఎల్ హెచ్ పీ స్రవంతి, ఏఎన్ఎం అనిత, ఆశా శ్రీలత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## సమాచారహక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం

తొర్రూరు, అక్టోబర్ 9 వాయిస్ టుడే : సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం వంటిదని తహసిల్దార్ గడీల శ్రీనివాస్ తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు పారదర్శక పాలన అందించడమే సమాచార హక్కు చట్టం ఉద్దేశం అని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి శాఖ పై ఉందన్నారు. ఆర్టిఐ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి నరసయ్య, ఆర్ఐ నజీముద్దీన్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనంలో జెర్రి

జడ్చర్ల పట్టణం: బాదేపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం అక్షయ పాత్ర భోజనం అందిస్తున్నారు. గురువారం పదో తరగతి విద్యార్థి భోజనం పెట్టించుకోగా.. జెర్రి కనిపించింది. వెంటనే నిర్వాహకులకు చూపించగా.. వారు మొత్తం భోజనం పడేశారు. విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డీఈవో ఆదేశాల మేరకు ఎంఈవో మంజులాదేవి పాఠశాలలో విద్యార్థితో మాట్లాడి వివరాలు సేకరించారు. డీఈవోకు నివేదిక అందజేస్తామన్నారు. పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ నాయకుడు లోకేష్‌నాయక్ డిమాండ్ చేశారు. జీహెచ్ఎం చంద్రకళను ‘న్యూస్‌టుడే’ వివరణ కోరగా.. విద్యార్థులకు ఏమీ కాలేదని చెప్పారు.